కథ

# మలయమారుతం

''అతను మళ్ళీ వచ్చేడండీ మీకోసం. మీతో మాట్లాడిగాని వెళ్ళనంటున్నాడు. మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళాడు'' ఆఫీసు నుంచీ రాగానే భర్తతో చెప్పింది శైలజ. కృష్ణమోహన్ ఛర్రుమని లేచాడు.

''అతనితో నాకేం మాటలుంటాయి? చెప్పదలుచుకున్నదేదో నిన్ననే చెప్పేసాను. పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోలేని వాళ్ళన్నా, బజార్లనో మరెక్కడో పోగొట్టుకున్న వాళ్ళన్నా నాకెలాంటి జాలీ లేదు'' అన్నాడు.

సరిగ్గా అప్పుడే గేటు చప్పుడైంది. అతనేనేమోనని తొంగి చూసింది శైలజ. ఆమె గెస్ కరక్టే.

''అతను చెప్పేది కూడా వినచ్చుగా? విని నీకెలా నచ్చితే అలా చేద్దాం. ఎవరికీ బాధ కలిగించని పరిష్కారం చెప్తానన్నాడు''.

అప్పటికతను హాలు దాకా వచ్చేసాడు.

''ఏమిటతను చెప్పేదీ నేను వినేదీను? అతనింత సేపు కూర్చోబెట్టి నువ్వేలా మాట్లాడావు?'' కోపాన్ని కంట్రోల్ చేసుకోలేక గట్టిగా అడిగాడు కృష్ణమోహన్.

వచ్చిన వ్యక్తి తన పేరు సుదర్శనరావని చెప్పాడు తనతో. ఏం ప్రపోజ్ చేస్తాడోనని ఒకటే టెన్షన్‌గా వుందతనికి. నిన్నైతే ఒక్కమాట కూడా వినకుండా అమితంగా రిమి కొట్టినట్టు పంపించేసాడు. మళ్ళీ ఎందుకొచ్చాడో! కృష్ణమోహన్ కోపంలో చిన్నపిల్లల వుక్రోషంలాంటిది వుంది. తన వస్తువునెవరేనా లాక్కుంటారనే భయం కలిగినప్పుడు వాళ్ళలో అలాంటి భావన కలుగుతుంది. జరగబోయేదాన్నతను చూచాయగా వూహిస్తున్నాడు. అందుకే అంతగా భయపడుతున్నాడు. తన అసహనాన్ని కోపంగా ప్రదర్శిస్తున్నాడు.

''ఒక్కసారి వెళ్ళి నిదానంగా కూర్చుని వినండి. జరిగిన దాంట్లో మన తప్పు కూడా వుంది. అర్థం చేసుకోరేంటి మీరు?'' దాదాపు అతన్ని హాల్లోకి నెట్టుకెళ్ళినంత పనిచేసింది శైలజ.

ఇద్దరూ హాల్లోకి వచ్చేసరికి సుదర్శనరావు హాలు మధ్యలో నిలబడి చుట్టూ గోడలమీదున్న పెయింటింగ్స్, షోకేసులో వున్న షీల్డ్సూ చూస్తున్నాడు. వాటన్నీ ప్రియాంకవని తెలిస్తే వాటిని తాకి తదాత్మ్యత పొందేవాడు. కానీ అతనికి వాటి గురించే కాదు, ప్రియాంక గురించి కూడా తెలీదు.

చాలా విషాదకరమైన విషయం. అతనొచ్చినదామె కోసం. ఆమె శైలజాకృష్ణమోహన్‌ల కూతురు. అతని కూతురు కూడా. ఐరనీ అదే.

వీళ్ళు రాగానే అతని పెదాల మీద చిన్న నవ్వొకటి మెరిసి మాయమైంది. తన ప్రపోజల్‌కి వాళ్ళొప్పుకుంటారనే నమ్మకం కళ్ళలోంచీ తొంగి చూసింది.

''కూర్చోండి. నిలబడే వున్నారేం?'' అంది శైలజ.

''మీకు చాలా యిబ్బందిని కలిగిస్తున్నాను. వెరీ సారీ!'' అన్నాడు సుదర్శనరావ్ కూర్చుంటూ అతను కూర్చున్నాక శైలజ తను కూర్చుని యింకా నిలబడే వున్న భర్తని చేతిమీద తట్టింది. అతను అయిష్టంగా కూర్చున్నాడు ఆమె పక్కని.

''నిన్న మీరొచ్చాక మేము చాలా అప్సెటయ్యాము. ప్రశాంతంగా గడిచిపోతున్న జీవితాలొక్కసారి అల్లకల్లోలమైనట్టు బాధపడ్డాము. మాకే యిలా వుంటే పసిది, ప్రియకెలా వుంటుంది? ప్లీజ్, ఆలోచించండి''

''పాప పేరు ప్రియా?'' ఆర్తిగా అడిగాడు సుదర్శన్‌రావు.

''ప్రియాంక'' శైలజ చెప్పింది.

''దాన్ని మేము మద్రాసులో మాంబళం దగ్గర పోగొట్టుకున్నాము. మా దగ్గర్నుంచీ తప్పిపోయింది'' సుదర్శనరావ్ గొంతులో అపరిమితమైన విషాదం వుంది. ''నేను, నా యిద్దరు సిస్టర్స్, ఫేమిలీస్‌తో కలిసి తిరుపతి వెళ్ళి అక్కడ నుంచీ చెన్నై వచ్చాము. ఆరుగురు పెద్దవాళ్ళం, ఐదుగురు పిల్లలు. సరదాగా కబుర్లు చెప్పుకుంటూ వూరంతా తిరుగుతున్నాం. పల్లెటూరి వాళ్ళమండీ! రివ్వుమని పరిగెత్తే బస్సులు, విశాలమైన రోడ్లు, పెద్దపెద్ద బిల్డింగ్స్, షాపులు, జనం..అన్నీ వింతగానే వున్నాయి మాకు. బాబీని వాళ్ళమ్మ ఎత్తుకుంది. దిగి నడుస్తానని గొడవ చేస్తే దింపింది. చుట్టూ చాలా జనం. ఎప్పుడు తప్పిపోయిందో గుర్తించలేదు. ఒకరి దగ్గరుందని మరొకరం అనుకున్నాం. విషయం గ్రహించాక పిచ్చివాళ్ళలా వూరంతా వెతికాం. లేడీస్‌నీ పిల్లల్నీ పంపించేసి నేనూ యిద్దరు బావలూ చెన్నైలోనే వుండిపోయి **పోలీస్** కంప్లెయింటిచ్చాం. లోకల్ పేపర్స్‌లో **ఫొటో** వేయించాం. ఎన్ని చేసినా ప్రయోజనం లేకపోయింది.''

''మాకు టీ నగర్‌లో దొరికింది''

''ఇదక్కడికెలా చేరిందో!''

''ఒక టూరిస్టు బస్‌లోంచీ దిగిందిట. బస్సులోంచీ దిగినవాళ్ళంతా వాళ్ళదారిని వాళ్ళు వెళ్ళిపోగా యిదొక్కర్తీ రోడ్డుమీద నిలబడి ఏడుస్తుంటే జనం గుమిగూడి చూస్తున్నారు''

ఇదంతా ఎందుకు చెప్తున్నారన్నట్టు అసహనంగా చూస్తున్నాడు కృష్ణమోహన్. అతనికి పిల్లలంటే చాలా ప్రాణం. పధ్నాలుగేళ్ళ క్రితం ఎల్టీసీమీద భార్యాపిల్లల్ని తీసుకుని తిరుపతి వెళ్ళాడు. అతనికప్పటికి యిద్దరు కూతుళ్ళు. తిరుపతి నుంచీ సైట్‌సీయింగ్‌కి చెన్నై వెళ్ళారు. టీనగర్‌లో తిరుగుతుంటే రెండుమూడేళ్ళ పాప ఏడుస్తూ రోడ్డుమీద కనిపించింది. జనం గుమిగూడి చూస్తున్నారు. గానీ పాపని వోదార్చే ప్రయత్నం చేయట్లేదు.

సినిమావాళ్ళకి సంబంధించిన ప్రాంతమది. దీపం వెనకాలే వుండే నీడలా బ్రోకర్లూ తిరుగుతుంటారు. పాపని వదిలేసి తమదారిని తాము వచ్చెయ్యలేకపోయారు. శైలజ దగ్గిరకి తీసుకుంది.

''పోలీస్‌స్టేషన్లో యిచ్చేద్దాం'' అన్నాడు కృష్ణమోహన్.

''సరిగ్గా మాటలు కూడా రాని పసిది..'' శైలజ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

''తల్లిదండ్రులొచ్చి తీసుకెళ్తే ఫర్వాలేదు. లేకపోతే..?''


అన్నాడేగానీ ఆ అన్నది తనకే నచ్చక ''మరేం చేద్దాం?'' అని అడిగాడు కృష్ణమోహన్.

జవాబేం చెప్పాలో శైలజకి తెలీలేదు.

వాళ్ళు పాపని ఎత్తుకునేసరికి అక్కడ మూగిన జనం వాళ్ళ పిల్లే అనుకుని రకరకాలుగా వ్యాఖ్యానించుకుంటూ వెళ్ళిపోయారు.

''మనతో తీసికెళ్దాం'' అంది చాలాసేపు ఆలోచించి చివరికి ఇద్దరికీ కళ్ళముందు అసంఖ్యాకమైన లెక్కలు కనిపించాయి. తమకి వున్నదిద్దరూ ఆడపిల్లలు. తోడుగా మరో ఆడపిల్లా? పెంచగలరా?

చాలాసేపు పాపని వెతుక్కుంటూ ఎవరేనా వస్తారేమోనని అక్కడే కూర్చున్నారు. మనసు పరి పరి విధాలపోయింది. ఆడపిల్లకదా, పెంచలేక వదిలేసారేమోననిపించింది చాలాసేపు. ఇక్కడొదిలేస్తే ఎవరేనా చేరదీసి ఫిలిమ్ యిండస్ట్రీలో చేరుస్తారేమోనన్న దురాశేమోనని



ఎస్.శ్రీదేవి

కాసేపు..పాపని ఒళ్ళో కూర్చోబెట్టుకు తదేకంగా ముఖంలోకి చూడసాగింది శైలజ.

చామనచాయలో నాజూగ్గా వుంది. ( ప్పటంగా మెరుస్తున్న పెద్ద పెద్ద కళ్ళు, వుంగరాల జు ఆకర్షణీయంగా వుంది. శైలజ ముఖంలోకి భయ భయంగా చూస్తోంది.

''పేరు?'' అడిగింది మృదువుగా.

''బాబీ!''

తన ప్రశ్నకి వెంటనే జవాబివ్వటంతో గువాళ్ళే నని గ్రహించింది.

''అమ్మేది?''

అమ్మ మాటెత్తగానే ఏడుపుముఖం పె చుట్టూ చూడసాగింది.

''ఏవూరుమీది?''

ఆప్రశ్నని ఎంత తిప్పితిప్పి వేసినా జవాబు ప్పలేకపోయింది.

''మనం తీసుకెళ్ళిపోదాం మమ్మీ!'' శైలజ కూతుళ్ళు అనూషా, ప్రత్యూషలు గొ చేసారు. వాళ్ళకి చాలా సరదాగా వుంది పాపని చూస్తు నే. వాళ్ళ ఫ్రెండ్స్‌లో చాలామందికి బుజ్జిబుజ్జి ళ్ళూ చెల్లెళ్ళూ వున్నారు. తమకి కూడా ఎంద లేరని గొడవ చేస్తుంటారు. తల్లి వడిలో బాబీని చ స్తుంటే తమ కోరిక తీరిపోయినట్టే అనిపిస్తోంది.

''వెళ్దాం పద'' అన్నాడు కృష్ణమోహన్ చివరికి.

చెన్నై చూసుకుని కొడై, వూటీ, బెంగుళూరు, మైసూరవీ చూడాలనుకున్నవారు ప్రయాణాన్ని కుదించుకుని తిరుగుముఖం పట్టారు.

''ఎవరి పిల్లో పాపం..'' దారిపొడుగునా బాధపడుతూనే వుంది శైలజ.

''వాళ్ళెంత వెతుక్కుంటున్నారో! ఇంటికెళ్ళాక రోజూ పేపరు చూడండే పిల్లలూ, బాబీ గురించి ఎవరేనా ఎడ్వర్టైజ్‌మెంట్ యిస్తారేమో!'' అంది పిల్లల్తో.

కృష్ణమోహన్ తాము చేసింది సరైనపనో కాదో యిప్పటికీ కచ్చితంగా నిర్ధారించుకోలేకపోతున్నాడు. రెండే ప్రశ్నలు. రూల్స్ ప్రకారం వెళ్తే..పిల్లని పోలీస్‌స్టేషన్లో అప్పజెప్పాలి. పేరెంట్స్ వెతుక్కుంటూ వస్తే సరే సరి. లేకపోతే వాళ్ళా పిల్లని ఏ అనాథాశ్రమానికో పంపిస్తారు. అతనా ఆలోచనని తట్టుకోలేకపోయాడు. ఒక నిండు జీవితాన్ని పతనమవ్వకుండా ఆపగలిగే శక్తి తనకుండీ చెయ్యకపోవటం అమానుషమౌతుంది. అది గాక చాలా సామాన్యమైన వ్యక్తి తను. పలుకుబడిగా డబ్బుగానీ లేవు. అంతదూరాన్ను పోలీసుకేసుకున్నా పాని తమతో తీసుకొచ్చి పెంచడం తేలిక. ఎవరేనా వచ్చి అడిగితే..శైలజ అన్నట్టు పేపర్లోనేనా ప్రకటిస్తే తా తీసుకెళ్ళి యిచ్చి వస్తాడు.

ఎవరూ రాకపోతే? ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. తన పిల్లల్తోపాటే వుంటుంది. తింటుంది, పెరుగుతుంది. చదువు, పెళ్ళి? తను మరో ఆడపిల్ల బాధ్యత ఎత్తుకోగలడా? శైలజకే చూసాడు.

అతని మనసు చదివి నట్టు ''చూద్దాం అది యిప్పటి సమస్య కాదు కదా? అప్పుడాలోచించచ్చు'' అంది.

తల్లిదండ్రులు పడుతున్న సంఘర్షణతో సంబంధం లేకుండా పాపతో ఆటల్లో పడ్డారు. అనూషా ప్రత్యూషలు. అనూ, ప్రీతి వాళ్ళ ముద్దుపేర్లు. బాబీ అనే పేరు వాళ్ళకి నచ్చలేదు. ఆ పేరుతో ప్రీతి క్లాసులో ఒకబ్బాయున్నాడు. కాబట్టి అది మగపిల్లల పేరనే నిర్ణయానికొచ్చారు. పాపనేమని పిలవాలో యిద్దరూ సెటిల్ చేసుకోలేకపోతున్నారు.

బాబీ ముఖంలో వుండుండి ఏడుపు ఛాయలు కనిపించినా పిల్లల సమక్షంలో వెంటనే మర్చిపోతోంది. అలా కొంతసేపు గడిచాక ఆ పిల్లకి పూర్తిగా తల్లిదండ్రుల ధ్యాస పడిపోయింది. సన్నటిరాగంతో మొదలుపెట్టి శృతిని పెంచింది. శైలజ ఎత్తుకుంది. మరిపించాలని చూసింది.

''పాలు తాగుతావా?''

బాబీ అక్కర్లేదన్నట్టు కోపంగా తల అడ్డంగా వూపింది.

''బిక్కీ తింటావా?..అదుగో ఆ పువ్వుచూడు, ఎంత బావుందో, అరే, ఆ చెట్టేంటి..అలా పరిగెడుతోంది?'' శైలజ చిన్నకూతురికిప్పుడు ఆరేళ్ళు. ఎప్పుడో మర్చిపోయిన వూసులు..ఓదార్పులు మళ్ళీ గుర్తుతెచ్చుకుని బాబీని మరిపించాలని చూసింది.

ఊహూ..స్థాయి మరికాస్త పెంచింది. కృష్ణమోహన్ తీసుకున్నాడు. కంపార్ట్‌మెంట్లో చుట్టూ వున్నవాళ్ళు

కొందరు అసహనంగా చూస్తున్నారు.

రైల్లోంచి చెయ్యి బైటికి చూపించి తి... ళ్ళిపొమ్మని ఏడవసాగింది బాబీ. అతనికా పిల్ల ...ల్లిదండ్రుల బాధ్యతా రాహిత్యానికి బాగా కోపమొచ్చి...ది. ఇప్పుడీ పిల్లని బుజ్జగించడం ఎలా? ఇప్పటికి ...ారుకున్నా, తర్వాత?

స్టేషనేదో వచ్చి రైలాగింది. ప్లాట్‌ఫారం ...దికి తీసుకెళ్ళి ట్రెయిన్ కూతకూసే దాకా కబుర్లు ...ప్తూ నిలబడ్డాడు. అరటి పళ్ళొస్తే కొనిచ్చాడు. బి...ట్ల పేకెట్టు కావాలంది అదీ కొనిచ్చాడు. మళ్ళీ రైలె...గానే శైలజ బుజ్జగించి పాలు పట్టింది. చాలాసేపు ... నిద్రలోకి జారుకుంది.

ఊళ్ళో దిగానే తన పేరెంట్సుకీ, ...తని పేరెం

## రాణీముఖర్జీ ఆనందం

**రాణీ ముఖర్జీ ఈమధ్య ముంబ...య్‌లోని వెర్సోవా ప్రాంతంలో ఓ ఖరీద...న ఫ్లాట్‌ని కొనుక్కుందిట. ఇదెంతో బా...దని తెగ మురిసిపోతోందిట రాణి. అస... ఆ ఫ్లాట్‌ని కొనుక్కోమని ఆమెకి చెప్పింది ...వరో తెలుసా? ఆమె 'బెస్ట్ ఫ్రెండ్' గోవిందాయే...టట. ఎంతయినా వాళ్ళిద్దరూ 'మంచి ఫ్రెం...)' అనే సంగతి బాలీవుడ్ జనానికి కొత్తకాదుగ...**

ట్సుకీ ఫోన్ చేసి రమ్మని చెప్పింది శైలజ. ...మె తల్లిదండ్రులది ఆ వూరేగాబట్టి వెంటనే వచ్చేసా... వచ్చి రావటంతోటే శైలజ చేతిలో బాబీని చూ... ఆశ్చర్యపోయారు. జరిగిన విషయం చెప్పారు శైలజ ...కృష్ణమోహన్‌లు.

''తొందరపడ్డారేమోనమ్మాయ్!'' ...న్నాడు శైలజ తండ్రి.

''వదిలేసి రాలేకపోయాము నాన్నా!''

''పోలీస్‌స్టేషన్లో అప్పగించాల్సింది. ఇ...టికే యిద్దరాడపిల్లలు మీకు'' అంది శైలజ తల్లి.

''తల్లిదండ్రులు రాకపోతే?''

''ఏదో ఒకటి వాళ్ళే చేద్దురు. ఏ అనా...రణాలయానికో పంపిస్తారు. ఎంతమంది లే...? తెల్లారిలేస్తే పేపర్నిండా అవే వార్తలు''

''ఏమో! అలా చెయ్యలేకపోయాం. పిల్లల్లాంటిదే కదా?''

''నీ యిష్టం, మీ ఆయనిష్టం. ఇద్ద... అనుకునే తెచ్చుకున్నాక మేమెవరం కాద...వికి?'' అంది శైలజ తల్లి సగం నిష్ఠూర...నూ సగం వాస్తవాన్ని ఒప్పుకుంటూను.

తర్వాత వచ్చిన కృష్ణమోహన్ తల్లిదం...లు కూడా అలాగే రాజీపడ్డారు.

మొదట్లో రోజా పేపరు చూసేవారు. తప్పిపోయిన పిల్లల గురించిన వార్తలు, ప్రకటనలు వస్తుందేమో రేడియోలోనూ టీవీలోనూ వినేవారు. రోజులు నెలలుగా మారాయి. బాబీకోసం ఎవరూ రాలేదు. ఎవరూ రారనే వాస్తవం స్థిరపడిపోయింది.


''బాబీ యింక మనింట్లోనేనా?'' పెద్దవాళ్ళ సందిగ్ధతకీ పిల్లల సంతోషానికీ పొంతన కుదరటం లేదు.

మొదట్లో బాగా ఏడ్చి గొడవ చేసేది బాబీ. ఆ పిల్ల చేసే అల్లరికి హడిలిపోయింది శైలజ. ఏ వస్తువునీ దక్కనిచ్చేది కాదు. షెల్ఫుల్లో సర్దినవన్నీ అందినంతవరకూ లాగిపారేసేది. అప్పటిదాకా అలమారలకి తలుపులెండీ అని శైలజ ఎంత మొరపెట్టుకున్నా వినని కృష్ణమోహన్ ఈ అల్లరికి జడిసి ఆమె చెప్పకుండానే ఆ వర్క్ చేయించేసాడు.

అతని వొళ్ళోకెక్కి తల రెండు చేతుల్తోటి వంచి గుప్పిళ్ళతో జుత్తుపీకేది.

''బాబోయ్! నీ జుత్తే శైలజా!'' అనేవాడు తను విడిపించుకుంటూ. అతని జుట్టు చూసే శైలజ అతన్తో ప్రేమలోపడి పెళ్ళిదాకా వచ్చింది.

వంటింట్లో బాబీ పెత్తనం సరేసరి. గుప్పిళ్ళతో మట్టి తీసుకొచ్చి దొరికినవాటిల్లో పోసేది. మంచినీళ్ళలో వుప్పు, పప్పుల్లో నీళ్ళు ఏది దొరికితే అది కలగాపులగం చేసేసేది.



''ఇలాగైతే నేను నిచ్చెన వేసుకుని అంతెత్తుని ...ంట చేసు...కోవల...సిందే!'' అంది శైలజ నిస్సహాయంగా.

పిల్లలు చదువుకుంటుంటే వాళ్ళ గదిలో దూ... దొరికినవన్నీ చింపేసేది. పెన్ను దొరికితే చాలు బర... పుస్తకాల మీద గీసేసేది.

''అయ్యబాబోయ్! చెల్లంటే యింత భయంకరంగా వుంటుందా?'' గుండెలమీద చేతులు వేసుకుని అంది ప్రీతి.

బాబీ ఎంతల్లరి చేసినా కొట్టడానికి చేతులొచ్చేవి కాదు శైలజకి.

''ఎందుకే, యింతల్లరి చేస్తావు?'' అంది ఓరోజు బాబీ బుగ్గలు పట్టి సాగదీస్తూ. బాబీ ఆమె కళ్ళలోకి సూటిగా చూసింది. ఆ కళ్ళలో తల్లిదండ్రుల కోసం వెతుకులాట. తన కోరికనెవరూ గుర్తించటం లేదన్న వుక్రోషం. నిస్సహాయత... అనేక భావాలు.

''నేనున్నాను కదమ్మా?'' ముద్దుపెట్టుకుంటూ అంది. బాబీ ఆమె మెడవంపులో ముఖం దాచుకుంది.

అప్పట్నుంచీ ఆ పిల్ల అల్లరి కొంచెం తగ్గింది. కూతుళ్ళకి కూడా చెప్పింది శైలజ. ''దాన్ని కోప్పడటం, కొట్టడం లాంటివి ఎప్పుడూ చెయ్యకండి. నోటితో చెప్పలేకపోయినా తల్లిదండ్రుల బెంగ వుంటుంది. నెమ్మదిమీద మరిపించాలి'' అంది.

ఎర్రటి స్కెచ్చి పెన్నిచ్చి పువ్వు గియ్యటం బాబీకి నేర్పింది ప్రీతి. ఒళ్ళో కూర్చోబెట్టుకుని తన చిన్నప్పటి బొమ్మల పుస్తకాలు చూపించి చిన్న చిన్న కథలు చెప్పేది అనూష. క్రమంగా ఆ యింట్లో అలవాటుపడిపోయింది బాబీ.

తెలిసినవాళ్ళకి బాబీ విషయం తెలిసేలాగా. తెలి...వాళ్ళకి ప్రత్యేకించి చెప్పేవారు కాదు, దొరికిన పిల్లని తమ కూతురనే అనే వాళ్ళు.

స్కూల్లో వేసినప్పుడు ప్రియాంకనే పేరుతో వేసారు. ప్రీతికి బాగా నచ్చిన పేరది.

తను వీళ్ళ కూతురు కాదని బాబీకి తెలుసు. అదొక మామూలు విషయంలా దానికి అలవాటుపడిపోయింది. ఒకరోజు మాత్రం శైలజని అడిగింది-

''మీరు నన్ను తీసుకురాకపోతే ఏమయ్యేదమ్మా?'' అని. ఆమె కళ్లు భయంతో రెపరెపలాడాయి. శైలజ ఆ పిల్లని వెంటనే దగ్గరికి తీసుకుంది. ''మేము కాకపోతే ఇంకొకరు'' అంది.

''ఎవరూ తీసుకెళ్ళకపోతే?''

''అలా వుండదు. చంటిపిల్లని రోడ్డుమీద ఎవరూ వదిలిపెట్టరు'' మాట మార్చబోయింది శైలజ. అలాంటి ప్రశ్నలామెకి నచ్చవు. బాబీ వాళ్ల మధ్యని ఎంత బాగా ఇమిడిపోయిందంటే ఆమె దొరకడం ఒక ...లాగా అసలామె తన స్వంత కూతురేనన్నది వాస్త...లాగా అనిపిస్తుంది.

తల్లీకూతుళ్ళిద్దరూ మాట్లాడుకుంటుంటే కృష్ణమోహన్ అక్కడే వున్నాడు.

''బాబీ'' అని పిలిచాడు.

''డాడీ'' దగ్గరికెళ్ళింది.

''చూడమ్మా! జరిగిపోయిన వాటి గురించి ఎప్పుడూ ఆలోచించకూడదు. ముఖ్యంగా జరగాల్సి...

చెడు తప్పిపోయి మంచి జరిగినప్పుడు. నువ్ క బొమ్మ వేశావనుకో. దాన్నొక కాంపిటీషన్‌కి పంపిం నుకో... ప్రైజ్ వచ్చిందనుకో. అప్పుడందరూ నిన్ను ప్రెయిజ్ చేస్తారు. అలాగే క్లాస్ ఫస్టొస్తే. ఎంత బ న్నాయో మాడు, ఆ ఆలోచనలు! అలాంటివి ఆ చించాలి. సుడ్‌స్టే ఆలాగే వుంటారు'' అన్నాడు.

''సారీ డాడీ'' అంది బాబీ సిన్సియర్‌గా.

ఆమెని డిస్ట్రక్టివ్ థింకింగ్‌నుంచీ కన్‌స్ట్ర సైడుకి మార్చడానికి చాలా ప్రయాసపడ్డాడు. ఇంట్ అందరి సమ్మిశ్రిత బాబీ వ్యక్తిత్వం. ఇప్పుడామెకి ప హేడేళ్లు. షైల్డ్‌గా వుంటుంది. బైటికెళ్తే అక్కల చాట తిరుగుతుంది. ఇంట్లో వుంటే తల్లి కొంగు వదలదు

ఇంత కష్టపడి బాబీని తమలో ఒకటిగా లుచుకున్నాక ఇప్పుడీ వ్యక్తి వచ్చి తన కూతుర్ని నకిమ్మంటాడా? ఎటూ అంతు పోకుండా వుంది.

జరిగిన దాన్ని శైలజాకృష్ణమోహన్‌లు లోకనం చేసుకున్నట్టే ఆ వచ్చినతను కూడా గుర్తు చేస న్నాడు. వాళ్లతో చెప్పటానికి కూడా సంకోచించలేదు.

''పాప తప్పిపోయాక నా భార్య దాదాపు ప్పిదైంది. లేకలేక కలిగిన సంతానం అది. ఎన్నో పు లు చేస్తే పుట్టింది. అలాంటి పిల్లని జాగ్రత్తగా చూ కోలేకపోయామనే అపరాధ భావన నన్ను కూడా ము త్తింది''

''తిరుపతి వెళ్లామన్నారు, దానికి జుట్టు తీయించలేదేం?'' శైలజ చప్పున గుర్తు చేసుకుని అడి ది.

''ఆడపిల్లలకి జుట్టు తీయించే సాం దాయం మాకులేదు. కానీ దాన్ని కొండకి తీసుకెళ్లి నీల దోపిడి యిస్తానని మొక్కుకుంది నా భార్య. అలాగే ం''

''.......''

''మా అజాగ్రత్తే... మా అజాగ్రత్తే. కొరడా అంచులా తగిలేదామాట. ఎవరి చేతుల్లో పడిందో ఎలాంటి వాళ్లకి దొరికిందో పగలూ రాత్ర యిదే చింతన. గడిచే ఒక్కొక్క రోజూ మా గుండె మీద ఒక గాయాన్ని చేసేది. తప్పిపోయినప్పుడు కి రెండున్నరేళ్లు. మూడు... నాలుగు.... ఐద పది... ఇలా వయసొస్తుంటే మేం భయంతో కిపోయేవాళ్లం. ఎక్కడున్నా అది క్షేమంగా వు లని మొక్కని దేవుడు లేడు. చెయ్యని పూజల మా పూజలు వృథాగా పోలేదు. మీకు దొరి పిల్ల''

''మీకసలు మా ఎడ్రెసెలా దొరికింది'' శైలజ అడిగింది.

''నేను బిజినెస్ పనుల మీద అనేక ఊ తిరుగుతుంటాను. అలాగే ఈ ఊరొచ్చాన మా పెళ్లయ్యేసరికి నా భార్యది ఇదే వయస అచ్చుగుద్దినట్టు ఆమెలాగే వున్న బాబీ కా కె ళ్తుంటే చూశాను. వెంటనే కాలేజీలో ఎంక యిరీ చేసి తెలుసుకున్నాను''

''బాబీని తీసుకెళ్లాలని వచ్చారా?'' సూ గా అడిగింది శైలజ. ఆమె గొంతు వణికింది. కృష్ణమో హన్ తీక్షణంగా చూశాడు.

సుదర్శనరావ్ తల అడ్డంగా ఊపాడు. '' కెలాంటి బాధ కలిగించనని నిన్ననే చెప్పాను. మీరసలు మాట వినిపించుకుంటేనా?'' ఆరోపించాడు.

''మరి?''

''మగపిల్లవాడి వైపు నుంచీ పిల్లనిమ్మని అడగటానికొచ్చాను'' చిన్నగా నవ్వి అన్నాడు.

''అంటే?''

''ఈరోజు కాకపోతే రేపయినా మీరు బాబీకి పెళ్లి చేస్తారు. ఎవరో తెలీని వాళ్లింటికి కోడలిగా పంపే బదులు మా ఇంటికే పంపండి''

''వరసెలా కలుస్తుంది?'' శైలజ అయోమయంగా అడిగింది.

''బిజినెస్‌లో హెల్ప్ కోసమని నా మేనల్లుడిని తెచ్చి దగ్గర పెట్టుకున్నాను. వరసేగా?''

శైలజ, కృష్ణమోహన్‌ల ముఖాల్లో ఆందోళన తొలగిపోయి ప్రసన్నత చోటు చేసుకుంది.

''బాబీకన్నా పెద్ద పిల్లలు మాకింకా ఇద్దరున్నారు'' అన్నాడు కృష్ణమోహన్ నెమ్మదిగా.

''ఎప్పుడు చేసినా సరే మీ ఇష్టం. నేను దాని కన్నతండ్రిననే హక్కుతో అడగటం లేదు. రెండు చేతులూ జోడించి అభ్యర్థిస్తున్నాను'' అన్నాడు.

అప్పటి దాకా ఎంతో బేలన్స్‌డ్‌గా వున్న అతని గొంతు అప్పుడు వణికింది. దుఃఖంతో గద్గదమైంది. కళ్లు చెమర్చాయి. జేబులోంచి హేంకీ తీసుకుని ముఖం తుడుచుకున్నాడు.

''అన్నీ సవ్యంగానే జరిగాయి కదా, ఇంక బాధపడకండి'' ఓదార్పుగా అన్నాడు కృష్ణమోహన్.

శైలజ కాఫీ తెస్తానని లోపలికి వెళ్లింది. ఆ కొద్దిసేపూ మగవాళ్లిద్దరూ జనరల్ టాపిక్స్ మాట్లాడుకున్నారు. సుదర్శనరావ్ తన వ్యాపారాన్ని గురించి చెప్పాడు. కృష్ణమోహన్ తన ఉద్యోగంలో వుండే సాధకబాధకాలు చెప్పాడు.

''అబ్బాయేం చదువుకున్నాడు? ఎంతుంటుంది వయసు? బాబీని చేసుకోవటం యిష్టమేనా?'' శైలజ కాఫీ కప్పుల్తో వచ్చి అడిగింది.

''మీకు శ్రమిచ్చాను'' అంటూ కప్పు తీసుకుని మేనల్లుడి వివరాలు చెప్పాడు. ''పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తూ బిజినెస్ చూసుకుంటున్నాడు. జీవితం మీద మాకు ఆశే లేకుండా పోయిన క్షణంలో వాడే మాకు ప్రాణాధారమయ్యాడు.''

''మీకు వేరే సంతానం కలగలేదా?''

''దేవుడిచ్చిన ఒక్క పిల్లనే కాపాడుకోలేకపోయాం. ఇంకా పిల్లలా అమ్మా? మా ఆరాటాలనీ, కోరికలనీ దేవుడి మీదికి మళ్లించుకుని రోజులు దొర్లించేస్తున్నాం'' నిర్లిప్తంగా అన్నాడు.

శైలజకి మనసెలాగో అయింది.

గాజుబొమ్మని పెంచినట్టు పెంచింది యిక్కడ తను బాబీని. అక్కడ వాళ్లు దానికోసం ఆరాటపడుతూ అలాగే బతికారు. ఈ మలుపు అనూహ్యమైనది. అయినా ఆశించతగిందే! బాబీ పెళ్లి ఒక పెద్ద ప్రహసనంలా మారకుండా తమని గట్టెక్కించింది.

''బాబీని ఒక్కసారి చూసి వెళ్లొచ్చా?''

## నా వయసు నాకు తెలుసు

రవీనా టండన్ బాలీవుడ్‌లోకొచ్చి పదకొండేళ్లవుతోంది. అందుకని తను మరీ కుర్రహీరోయిన్‌ని కాదని డైరెక్టుగానే ఒప్పేసుకుంటోంది. 'పదేళ్లుగా ఎన్నో గ్లామరస్ పాత్రల్ని వేశాను. ఇంకా నేనిప్పుడు కాలేజీకెళ్లే స్టూడెంట్ పాత్రల్ని వేస్తానంటే జనాలు నవ్వుతారు. అలాంటి వేషాలు వేయడానికిప్పుడు కరీనా కపూర్‌లాంటి అమ్మాయిలున్నారు. నాకు తగ్గ వేషాలు నేను వేస్తాను. నా వయసేంటో నాకు తెలుసు'- అంటోంది రవీనా సిన్సియర్.



సుదర్శనరావ్ అడిగాడు. అతని మాటల్లో ఎ కెక్కడా ఇబ్బంది కలిగించకూడదనే తపన వుంది. ల పట్ల గౌరవం వుంది. ఏ ఆకాశంలోనో వుండాల్సి దేవతల్లా అనిపిస్తున్నారు.

"పిల్లలు ముగ్గురూ పిక్చర్‌కెళ్లారు. వచ్చేస ు. ఈవే ళిక్కడ భోజనం చేసి వెళ్లండి'' అంది శైలజ.

కొద్దిసేపటి క్రితం దాకా అతని మీద కో న్న ప్రద ర్శించిన కృష్ణమోహన్‌కి అతనొక స్నేహితుడ ా ఆత్మీ యుడిగా అనిపించాడు ఇప్పుడు. తన అ ప్రాయం కూడా అదేనన్నట్టు సూచించాడు. సుద నరావు మొదట ఒప్పుకోలేదు. భార్యాభర్తలిద్దరూ ంవంతం చేస్తే పరేమన్నాడు. అతనికైతే రెక్కలు కట్టుకు వెళ్లి తన వాళ్లతో ఈ సంతోషాన్ని పంచుకోవాలనుంది.

ఇంకొద్దిసేపటికి ఇంటి ముందు ఆటో ఆ న చప్పు డైంది. సుదర్శనరావు కుతూహలంగా ఆ నవాళ్లని చూశాడు. అనూష ప్రీతిల మధ్య న స్తున్న ప్రియాంకని చూడగానే అతని ముఖం వెలిగి యింది. సంతోషాన్నేమాత్రం దాచుకోలేకపోయాడు.

హాల్లో కూర్చున్న కొత్తవ్యక్తిని చూసి ుగ్గురూ సంకోచంగా ఆగిపోయారు.

"హలో! నా పేరు సుదర్శన రావ్. డూ యూ రిమెంబర్ మీ?'' ప్రియాంకకేసి చెయ్యి చాస్తూ అడి గాడు చిరునవ్వుతో.

ఆమె అర్థం కానట్టు చూసింది. వెళ్లి శైలజ వెనక నిలబడింది.

"మీ నాన్నగారు'' అంది శైలజ. అల అంటుంటే ఆమెకి బాధనిపించింది. కృష్ణమో హన్ చివ్వుమని తలతిప్పి చూశాడ ప్రియాంక అపనమ్మకంగా ఒకసారి చు స్తూ చూసి, చప్పున తల్లి మెడవంపులో ముఖం దాచు కుంది. "నాకు నువ్వూ డాడీ, అక్క య్యలూ తప్పించి ఇంకెవరూ తెలీదు. నేనెక్కడికీ వెళ్ల . నన్నె క్కడికీ పంపించొద్దు'' అంది. అప్పటికే మె కళ్ల లోంచి నీళ్లు కారిపోతున్నాయి. వెక్కెక్కి స్తోంది. కన్నతండ్రిని చూస్తుంటే సంతోషానికి బదు తీవ్ర మైన అలజడి కలిగింది.

అతి చిన్న వయసులోనే సంభవించిన ఆ ఘాతు పాము తట్టుకునేందుకు తన శాయశక్తులా ప్రయ త్నించింది. జ్ఞానం తెలీని వయసులో, ప్రకృతి వేసిన బంధా లని తెంచుకుని కొత్తబంధాలలో ఇమడడానికి చాలా శ్రమపడింది. ఇప్పుడు మళ్లీ సమూలమైన మార్పంటే ఆమె తట్టుకునేలా లేదు. శైలజ యిదంతా గుర్తించింది. ఆమెని ప్రేమగా దగ్గరకి తీసుకుంటుంటే సుదర్శనరావు వెలవెలబోతూ చూసాడు. అతనికి దుఃఖమూ సంతో షమూ ఏకకాలంలో కలిగాయి.

"పెళ్ళి చేసుకుని కూడా వెళ్ళవా?'' ప్రియాంక ముఖం పైకెత్తుతూ అడిగింది శైలజ.

ఒక్కక్షణం ఏమీ అర్థం కాలేదు ప్రియాంకకి. "పెళ్ళా?!''

"మీ డాడీ ఫ్రెండు ఆయన. నిన్ను వాళ్ళ మేనల్లు డికి చేసుకుంటామేమోనని అడగడానికి వచ్చారు.''

ప్రియాంక సిగ్గుతో తడబడిపోయింది. సుదర్శనరా వుకేసి అలవోగ్గా చూసి అక్కడి నుంచీ పారిపోయింది.

కూతురు తనని చూసి ఆత్రంగా దగ్గరకి రాలేదనీ, అల్లుకుపోయి ఏడవలేదనీ అతను బాధపడలేదు. తమని మించిన తల్లిదండ్రులు దొరికాక ఎలా వస్తుంది? అను కుని సమాధానపడ్డాడు. కూతురిగా రానన్న పిల్ల పెళ్ళి చేసుకుని అనే సరికి సిగ్గు పడి పారిపో వటం చూసి నవ్వుకున్నాడు. ఆ ప్రపోజల్ తర్వాత కృష్ణ మోహన్‌లో వచ్చిన మార్పుకూడా అతనికి నవ్వే తెప్పించింది.

మార్కెట్లో ఎన్నో వస్తువు లుంటాయి. వాటన్నిటిపట్లా మనకి జాగ్రత్తా ప్రేమా వుండ వు. మనం కొనుక్కున్న వస్తువుమీద ...మన చేతి కొచ్చిన దానిమీదే మనకి పొసెసివ్‌నెస్ వుంటుం ది. భగవంతుడి సృష్టి లోఎందరో మను షులుంటారు.

మన గుండె గూట్లోకి చేరుకున్న మనిషిమీదే మనకి ప్రేమామదా లుంటాయి. ప్రియ తమ చేతుల్లోంచీ జారిపడ్డ ముత్యం. వాళ్ళ గుండెగూట్లోకి చేరుకుంది. అలాంట ప్పుడు వాళ్ళ ప్రేమాభిమానాలు సహజమే. ఇంకొద్ది రోజులు యిలాగే ఓపికపడ్తే బాబీ తమ దగ్గరకొచ్చేస్తుంది శాశ్వతంగా ఎవరి మనసులూ విరగకుండా.

భోజనాలయ్యాయి. భోజనాల దగ్గర ప్రియాంక సుదర్శనరావ్‌కేసి చూడను కూడా చూడలేదు. ఎక్కడ తనను తనతో రమ్మంటాడోనని తప్పుకు తిరిగింది. ఆమె మనసులో ఒక అభద్రతాభావం లాంటిది సుళ్ళు తిరుగుతోంది. అదెప్పుడూ ఆమెలో వున్నదే. ఐతే యిప్పుడు మళ్ళీ జాగృతమైంది. అన్నం తినటం తొంద రగా పూర్తిచేసి, అందరికీ గుడ్‌నైట్ చెప్పేసి, బెడ్‌రూమ్ లోకెళ్ళి తలుపేసుకుంది.

"అనూ, ప్రీతీ! మీరూ తినేసి వెళ్ళండే. అదొక్కర్తీ గదిలో కూర్చుని ఏం చేస్తోందో ఏడుస్తోందేమో!'' అని కూతుళ్ళని తరిమింది శైలజ. అనూష యింకా చెయ్యి కడుక్కుంటూనే వుంది, ప్రీతి వెళ్ళి చూసి గోడకు కొట్టిన బంతిలా తిరిగొచ్చింది.

"దొంగ! నన్ను చూసి దిండులో ముఖం దాచుకుం టోంది!'' అంది పెద్దగా.

"ఇంతకీ పెళ్ళెప్పుడే?'' అడిగింది అనూష కుతూ హలంగా.

"మీ చదువులు తెల్లారినట్లే వున్నాయి. పెద్దపిల్లలు మీకిద్దరికీ కాకుండా దానికెలా చేస్తామే?'' శైలజ కోప్ప డింది.

"ఐతే అనూ, నీ రిసెర్చి...? హరోం హరా!'' అంది ప్రీతి.

"ఏం పెళ్ళయ్యాక చెయ్యకూడదా?'' శైలజ దబా యించింది.

అనూష ముఖం ఎర్రబడింది. దాన్ని కవర్ చేసు కుంటూ ప్రియాంకమీదికి దాడి మళ్ళించింది. "ఐతే మనకింక యింట్లో రాధామాధవీయాలూ, సుభద్రార్జు నీయాలూనన్నమాట!'' అంది.

అక్కాచెల్లెళ్ళిద్దరూ ప్రియాంక దగ్గరకి వెళ్ళారు. సుదర్శనరావ్ యింక వెళ్తానని లేచాడు.

"మీ భార్యనీ మేనల్లుడినీ తీసుకుని రండి. బాబీ గురించి మీకు చెప్పదగ్గదాన్ని కాదు. కానీ దాని మనసిప్ప టికే ఒకసారి విరిగి అతుక్కుంది. మళ్ళీ వడిదుడుకు లంటే తట్టుకోలేదు. అతని ద్వారానే అది మీకు దగ్గరౌ తుంది'' శైలజ చెప్పింది.

అతను రెండు చేతులూ జోడించి నమస్కరించి కదిలాడు. కృష్ణమోహన్ గేటుదాకా వెళ్ళి పంపించాడు.

"బాబీనే పంపించనంటే..నువ్వు ముగ్గుర్నీ కలిపి ఒక్కసారే అంపకం పెట్టేలా వున్నావు'' కినుకగా అన్నాడు.

"సరే అయితే, మీ ముద్దుల్ళ కూతుళ్ళు ముగ్గుర్నీ అలాగే వుంచుకోండి'' అంది శైలజ వెక్కిరింతగా.

"నువ్వూరుకుంటావేమిటి?'' అని కంప్యూటర్ ఆన్ చేసి డాట్‌కామ్‌ల వేటలో పడ్డాడు కూతుళ్ళకి పెళ్ళి సంబంధాల కోసం. ★

## ఐ డోంట్ కేర్!

*సంజయ్ దత్, ఆమీర్‌ఖాన్‌లతో తనకు 'లింకు'లున్నాయని ఆమధ్య తెగ ప్రచారం జరి గింది కదా. దీని గురించి మీరేమంటారు- అని ప్రీతీ జింతాని ఓ ఆసామీ అడిగితే- 'అసలు ఇలాంటివి కావాలని కొందరు సృష్టిస్తుంటారు. ఎవరితో మాట్లాడకుండా మౌనంగా వుంటేనేమో ఈ అమ్మాయికి బాగా పొగరంటారు. కాస్త సరదాగా వుంటే నేమో ఇలాంటి గాలివార్తలు సృష్టిస్తుంటారు. ఎవరేం అనుకున్నా ఐ డోంట్ కేర్. అయినా అలాంటివన్నీ పర్సనల్ సంగతులకిందకి వస్తాయి. వాటిని పబ్లిక్ చేయాల్సిన అవసరం లేదు'- అంటుంది*

